క్లుప్తంగా

వెండి హారతిపళ్లెం వితరణ



హారతిపళ్లెం అందిస్తున్న భక్తురాలు లలితాదేవి

తిరుపతి కల్చరల్: పట్టణంలోని కొంకావీధిలో ఉన్న శ్రీద్వారకామయి శ్రీషిర్డీ సాయిబాబా మందిరానికి ఉగాది సందర్భంగా మంగళవారం కొట్టా లలితాదేవి పంచ హారతివెండి పళ్లెంను వితరణ చేశారు. అలాగే సాయి మందిరంలో శ్రీషిర్డీ సాయిబాబా సేవాసమాజం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 1500 మంది భక్తులకు అన్నదానం, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

విశిష్ట బ్రాహ్మణులకు ఉగాది పురస్కారాలు



బ్రాహ్మణులను ఉగాది పురస్కారంతో సత్కరిస్తున్న నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: శ్రీక్రోధినామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకపిలేశ్వర పురోహిత సేవాసంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశిష్ట బ్రాహ్మణులను ఉగాది పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. వరదరాజనగర్‌లోని బాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉగాది పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథులుగా శేషశైలేంద్ర శర్మ, వేదిక్ వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ బ్రహ్మాచార్యులు కూచిబొట్ల హనుమశర్మ, సంస్కార్ ఫౌండేషన్ నిర్వాహకుడు రాజేష్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 200 మంది బ్రాహ్మణ దంపతులను ఉగాది పురస్కారాలతో సన్మానించారు. కార్యక్రమంలో శ్రీకపిలేశ్వర పురోహిత సేవాసంఘం అధ్యక్షుడు అన్నదానం అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పారా విజయకుమార్, పద్మనాభం, నరహరి, గౌతమ్ శర్మ, హరి, హేమంత్, బ్రాహ్మణులు పాల్గొన్నారు.

మన సనాతన సంప్రదాయం గొప్పది

- వెంకన్న ఆశీస్సులతో జిల్లా అభివృద్ధి
- వేద విశ్వవిద్యాలయం వీసీ రాణి సదాశివమూర్తి
- సనాతన సంప్రదాయం.. వారసత్వమే
- డీఆర్‌ఓ పెంచల కిషోర్



కోదండరాముడికి వస్త్రాలను ఊరేగింపుగా తెస్తున్న పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ అధికారులు, అర్చకులు

తిరుపతి అర్బన్: ఏడుకొండల స్వామి వెంకన్న ఆశీస్సులతో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని శ్రీ వెంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య రాణి సదాశివ మూర్తి మాట్లాడుతూ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పోటీపడి ముందుకు సాగాలని, మన సనాతన సంప్రదాయం, విజ్ఞానం గొప్పదని వివరించారు. కొన్ని వేల, లక్షల సంవత్సరాల కిందట పూర్వీకులు రాసిన వేద గ్రంథాలు, నక్షత్ర, గ్రహ సంచారాన్ని అనుసరించి సూర్యోదయ, సూర్యాస్తమయం, గ్రహణాలు, మాసాలు వంటివి ఎంతో కచ్చితత్వంతో చెప్పేవారని తెలిపారు. అది మన వేద విజ్ఞాన శాస్త్ర గొప్పదనమన్నారు. ఈ సంవత్సరం తెలుగు సంవత్సరాది క్రోధి నామ సంవత్సరం నేపథ్యంలో క్రోధి వ్యవహార నామం అనగానే మనకు గుర్తు వచ్చేది కోపం అని, కానీ దానికి ఒక రహస్య అర్థం ఉందన్నారు. అది విష్ణువు అని అర్థం తెలుపుతూ విష్ణువుకు కోపం అసురులపై ఉంటుందని, అలాగే మనం మన మనసులోని చెడు ఆలోచనలు, భావనలను దహనం చేయడం ద్వారా ప్రశాంతత, పురోగతి విలసిల్లుతుందని వివరించారు. మనం సాక్షాత్తు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత వెలసిన తిరుపతి జిల్లాలో ఉన్నందున ఆ దేవదేవున్ని గోవిందా.. గోవిందా అంటూ నామస్మరణ చేయడం ద్వారా మనలోని అసుర భావాలు దహించి పోతాయన్నారు. ఈ సంవత్సరం విష్ణువుకు సంబంధించిన సంవత్సరం అని విష్ణు నామ స్మరణతో సర్వం శుభాలు చేకూరుతాయని తెలిపారు. ఎవరైతే పంచాంగ శ్రవణం చేసి మనకు వినిపిస్తారో వారు మనకు సాక్షాత్తు వ్యాస భగవానుడితో సమానమని శాస్త్రం తెలుపుతోందని తెలిపారు. ఏ సంవత్సరం ఏ రోజున ప్రారంభం అవుతుందో ఆ రోజు ఎవరు అధిపతి అనే దాన్ని బట్టి ఆ సంవత్సరం అంతా ఆయనే అధిపతిగా ఉంటారని వెల్లడించారు.

మన వారసత్వంగా భావించాలి..

జిల్లా రెవెన్యూ అధికారి పెంచలకిషోర్ మాట్లాడుతూ సనాతన సంప్రదాయం, సంస్కృతులను వారసత్వంగా భావించి తప్పక పాటించాలన్నారు. మనం తెలుగు సంవత్సరాది ఉగాదిని ఏటా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ముందుగా పూజా కార్యక్రమం నిర్వహించి, శ్రీ వేంకటేశ్వర వేదిక్ విశ్వ విద్యాలయం డీన్ వెంకట సుబ్రమణ్యం శర్మ పండితులు పంచాంగ శ్రవణం చేశారు. తెలుగు వారి కొత్త సంవత్సరాది ఉగాది పండుగకు ఎంతో విశిష్టత ఉందని తెలుగు సంవత్సరాలు మొత్తం 60 ఉంటే అందులో 38వ సంవత్సరం శ్రీ క్రోధి నామ సంవత్సరమన్నారు. జిల్లా ప్రజలందరికీ ఈ సంవత్సరం మంచి జరగాలని వేంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నామని వెల్లడించారు. అనంతరం పూజారులను అధికారులు గౌరవ ప్రదంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి, ఫలహారం స్వీకరించారు. కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ పర్యాటక శాఖ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాథ్ రెడ్డి, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, జిల్లా దేవదాయ శాఖ అధికారి రామకృష్ణా రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

గోవిందరాజస్వామి ఆలయంలో..

తిరుపతి కల్చరల్: టీటీడీ స్థానిక ఆలయాలైన శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయంలో శ్రీకోదండరామస్వామి వారి ఆలయంలో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో ఉదయం సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపి తోమాల, కొలువు చేపట్టారు. సాయంత్రం 4.30 నుంచి 6 గంటల వరకు పంచాంగ శ్రవణం, ఉగాది ఆస్థానం జరిగింది. అలాగే కోదండరామాలయంలో మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఉగాది ఆస్థానం, పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా జీయర్ స్వామివారు మూలవర్లకు, ఉత్సవర్లకు వస్త్రసమర్పణ చేశారు. కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈఓ నాగరత్న, సూపరింటెండెంట్ సోమశేఖర్, గోవిందరాజస్వామి ఆలయ ఈఓ శాంతి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌లో ఉగాది వేడుకలు

తిరుపతి కల్చరల్: తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా వేద పండితులు సూర్య ప్రకాశ్ శర్మ అవధాని ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేపట్టారు. ముందుగా వేద పండితులతో కలిసి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, బాలచంద్ర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రసాదాలను పంచిపెట్టారు. పంచాంగ శ్రవణాన్ని సూర్య ప్రకాష్ శర్మ వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రోధి నామ సంవత్సరంలో శుభాలు కంటే కష్టనష్టాలే ఎక్కువగా ఉంటాయన్నారు. క్రోధి అనగా అసూయ, అద్వేషం, కసి అని చెప్పారు. ఈ మూడు మానవ జీవనంలో ప్రమాదకరమైనవి గుర్తు చేశారు. ఈ ఏడాదిలో మంచికంటే చెడే ఎక్కువ ఉండబోతోందన్నారు. ప్రెస్‌క్లబ్ సెక్రటరీ బాలచంద్ర మాట్లాడుతూ క్రోధి నామ సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ వివాదాలకు దూరంగా ఉండాలన్నారు. రమణ సమాజం తరపున శేషగిరిరావు, ఈసీ మెంబర్ సంజీవ సునీల్, ప్రెస్‌క్లబ్ సభ్యులు మునికృష్ణయ్య, గోపాలకృష్ణ, విజయ్ యాదవ్, భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో పెంచలకిషోర్





పూజారులను సన్మానిస్తున్న అధికారులు



శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో ఉగాది ఆస్థానం నిర్వహిస్తున్న వేద పండితులు



ప్రెస్‌క్లబ్‌లో ఉగాది వేడుకలు

ఎన్‌ఎస్‌యూలో ఉగాది వేడుకలు

తిరుపతి సిటీ : జాతీయ సంస్కృత వర్సిటీలో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి విచ్చేసి మాట్లాడుతూ వర్సిటీలోని విద్యార్థులు నూతన ఏడాదిలో విద్యను చక్కగా అభ్యసించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని కోరారు. అలాగే వర్సిటీలో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉద్యోగులు శ్రమించి వర్సిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. అనంతరం కంట్రోలర్ ఆఫ్ డాక్టర్ సాంబశివమూర్తి పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సత్యనారాయణ, వెంకట్రావు, పీటీజీ రంగరామానుజాచార్యులు, విజయలక్ష్మి, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఉగాది వేడుకల్లో పాల్గొన్న వీసీ, అధ్యాపకులు

కోడ్ ఉల్లంఘిస్తున్న ఉద్యోగులు

- ఇప్పటికే ఆరుగురు ప్రభుత్వ ఉద్యోగుల సస్పెన్షన్
- అదేబాటలో పలువురు ఆర్టీసీ ఉద్యోగులు

తిరుపతి అర్బన్: కేంద్ర ఎన్నికల కమిషన్ కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు ఉద్యోగులకు కోడ్ నిబంధనలు వెల్లడిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఆరుగురు ప్రభుత్వ ఉద్యోగులను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సస్పెన్షన్ విధించిన విషయం తెలిసిందే. అయినా కొందరు లెక్క చేయకుండా కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ఆర్టీసీకి చెందిన పలువురు ఉద్యోగులు అదేబాటలో నడుస్తుండడంతో చర్చినీయాంశంగా మారుతోంది. మార్చి 16వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆదేరోజు నుంచి జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఉద్యోగులు సమావేశాలు నిర్వహించరాదని, ఒకవేళ ఏర్పాటు చేసుకోవాలంటే తప్పకుండా అనుమతులు పొందాలని ఆదేశాలు ఉన్నాయి. అయితే ఏప్రిల్ 1వ తేదీన ఓ అసోషియేషన్‌కు చెందిన 70మంది ఆర్టీసీ ఉద్యోగులు పుత్తూరు పట్టణంలోని ఓ ప్రైవేటు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మరో అసోషియేషన్‌కి చెందిన ఓ మహిళా ఉద్యోగిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఆమె పుత్తూరు పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారు. ఆమెకు మద్దతుగా ఆ అసోషియేషన్ నేతలు ఎన్నికల సమయంలో సమావేశాలు నిర్వహించడమే కాకుండా తమ అసోషియేషన్ను ఎలా ధూషిస్తారంటూ ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పుత్తూరు సమావేశంపై ఆర్టీసీ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా ఆర్టీసీ ఉద్యోగులు ఎన్నికల కోడ్‌ను పక్కనపెట్టి సమావేశాలు చేపట్టడం చర్చకు దారితీయడమే కాకుండా రచ్చలు తప్పడం లేదు.

ఈద్గాలో రంజాన్ ప్రార్థనలు రేపు

- రంజాన్ ప్రార్థనలకు భూమన కుటుంబం చేయూత



మాట్లాడుతున్న ఈద్గా అధ్యక్షుడు ఖాదర్‌బాషా

తిరుపతి కల్చరల్: అత్యంత పవిత్రమైన రంజాన్‌మాసం ఉపవాసదీక్షలు చేపట్టిన ముస్లింలు గురువారం ఈద్గా మైదానంలో అత్యంత వేడుకగా రంజాన్ ప్రార్థనలతో వేడుకలు చేసుకోనున్నట్లు ఈద్గా అధ్యక్షుడు ఎస్.ఖాదర్‌బాషా, ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గత 40 ఏళ్లుగా రంజాన్ పర్వదినాన ఈద్గా మైదానంలో ముస్లింల సామూహిక ప్రార్థనలకు అవసరమైన మౌలిక వసతులను మున్సిపల్ కార్పొరేషన్ ఆనవాయితీగా కల్పించేవారని తెలిపారు. అయితే ఈ ఏడాది రంజాన్ వేళ ఎన్నికల కోడ్ నేపథ్యంలో కార్పొరేషన్ వారు మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో రంజాన్ సామూహిక ప్రార్థనలకు అవసరమైన వసతులు ఏర్పాటు విషయమై ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, భూమన అభినయరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి తమ కుటుంబం ద్వారా ముస్లింల రంజాన్ ప్రార్థనలకు ఈద్గా మైదానంలో అవసరమైన వసతులు కల్పించేందుకు చొరవ చూపడం మహద్భాగ్యమని తెలిపారు. ముస్లింల పక్షపాతి అయిన భూమన కుటుంబం చేయూతతో యావత్ ముస్లిం సోదరులు ఈద్గా మైదానంలో సామూహిక రంజాన్ పవిత్ర ప్రార్థనలు జరుపుకోనున్నట్లు చెప్పారు. రంజాన్ నాడు గురువారం ఉదయం 9.30 గంటలకు ఈద్గా మైదానంలో రంజాన్ ప్రార్థనలు ఆరంభమవుతాయన్నారు. ఈ ప్రార్థనలకు ముస్లింలందరూ హాజరై అల్లా కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. రంజాన్ రోజున ఈద్గాలో ప్రార్థనల కోసం ప్రతి ఏటా నిర్వహించే డిప్ పద్ధతి ద్వారా ఈ ఏడాది అమీనియా మసీద్ ఎంపికైందని, ఈమేరకు మసీద్ మతపెద్ద అబ్దుల్ రహమాన్ ప్రార్థనలు చేపడతారని తెలిపారు. అలాగే ఎన్నికల వేళ రంజాన్ పర్వదినాన ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపే రాజకీయ నాయకులు ఉదయం 9 గంటలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముస్లింనేతలు అబ్దుల్ గఫూర్, నిషార్, చోటా చాంద్‌బాషా, మాలిక్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖాసీమ్ పాల్గొన్నారు.

నమో నారసింహా..



బంగారు గరుడ వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

రాపూరు: జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో మంగళవారం ఉగాది పర్వదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు.

ఉదయం శ్రీవారి మూల మూర్తికి అభిషేకం, పూలంగిసేవ నిర్వహించారు. 9 గంటలకు శ్రీవారి అలంకార మండపంలో శ్రీపెనుశిల లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవ విగ్రహాన్ని బంగారు గరుడ వాహనంపై కొలువుదీర్చి వివిధ రకాల పూలు, ఆభరణాలతో అలంకరించారు. మేళతాళాలు మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణతో కోన మాఢవీధుల్లో క్షేత్రోత్సవం నిర్వహించారు. అనంతరం శ్రీవారి నిత్యకల్యాణ మండపంలో పంచాంగ శ్రవణం, స్వామి అమ్మవార్ల కల్యాణం చేపట్టారు. నూతన సంవత్సరం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు కోనకు చేరుకుని స్వామిఅమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే రాపూరులోని రాపూరమ్మ, పర్వతవర్ధిని రామనాథేశ్వరస్వామి, షిర్డిసాయి బాబా, మద్దెలమడుగులోని కృష్ణమందిరం, అయ్యప్పమహావిష్ణు ఆలయాల్లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు.

తలకోనకు పోటెత్తిన భక్తజనం



సిద్ధేశ్వర స్వామి వారు

భాకరాపేట : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తలకోనకు మంగళవారం ఉదయానికే పెద్దఎత్తున భక్తులు చేరుకున్నారు. తెల్లవారుజామున శ్రీ సిద్ధేశ్వరి సమేత శ్రీసిద్దేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం చేసి ప్రత్యేక అలంకరణ పూర్తి చేసిన తరువాత స్వామి, అమ్మవార్ల సర్వదర్శనం భక్తులకు కల్పించారు. తలకోనలోని పుణ్యతీర్థం అయిన (శిరోద్రోణం) ఝరిలో స్నానాలు ఆచరించి తలకోన శ్రీ సిద్దేశ్వరి సమేత శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ట్రస్టు బోర్డు చైర్మన్ భూమిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, ఈఓ జయకుమార్, ఆలయ ప్రధాన అర్చకులు, ఎంపీపీ రెడ్డెమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు కరుణాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

తలకోనకు పోటెత్తిన భక్తజనం



సిద్దేశ్వర స్వామి వారు, సిద్దేశ్వరి అమ్మవారు

భాకరాపేట : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తలకోనకు మంగళవారం ఉదయానికే పెద్దఎత్తున భక్తులు చేరుకున్నారు. తెల్లవారు జామున శ్రీ సిద్దేశ్వరి సమేత శ్రీసిద్దేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం చేసి ప్రత్యేక అలంకరణ పూర్తి చేసిన తరువాత స్వామి, అమ్మవార్ల సర్వ దర్శనం భక్తులకు కల్పించారు. తలకోనలోని పుణ్యతీర్థం అయిన (శిరోద్రోణం) ఝరిలో స్నానాలు ఆచరించి తలకోన శ్రీ సిద్దేశ్వరి సమేత శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ట్రస్టు బోర్డు చైర్మన్ భూమిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, ఈఓ జయకుమార్, ఆలయ ప్రధాన అర్చకులు, ఎంపీపీ రెడ్డెమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు కరుణాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయండి



కవాతు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

రామచంద్రాపురం: 18 ఏళ్లు పైబడిన ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్‌ఐ చిరంజీవి అన్నారు. మంగళవారం మండలంలోని బొప్పరాజుపల్లి, నెమళ్లగుంట్లపల్లి, నూతిగుంటపల్లి, అనుప్పల్లి, గోకులాపురం గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తిరుచానూరు ఆలయ మాడవీధుల్లో విహరిస్తున్న పద్మావతి అమ్మవారు



శ్రీనివాసమంగాపురంలో పంచాంగ శ్రవణం పఠిస్తున్న వేద పండితులు



పద్మావతి అమ్మవారి వాహన సేవలో టీటీడీ జేఈఓ వీరభద్రం, అధికారులు



అట్టహాసంగా ఉగాది వేడుకలు



శిల్పారామంలో పంచాంగ శ్రవణం చేస్తున్న వేద పండితుడు



చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

- టీటీడీ స్థానిక ఆలయాల్లో పంచాంగ శ్రవణం
- శిల్పారామంలో అలరించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు
- తిరుచానూరులో కనుల పండువగా స్నపన తిరుమంజన సేవ

చంద్రగిరి: శ్రీ క్రోధినామ సంవత్సరం సందర్భంగా శ్రీనివాస మంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ఉగాది ఆస్థానం, పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపీనాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో..

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు అమ్మవారు పుష్పపల్లకీలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. రాత్రి 8 నుంచి 8.30 గంటల వరకు పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ గోవింద రాజన్, వీజీఓ బాలిరెడ్డి, ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ మధు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుభాష్, ఆలయ అర్చకులు బాబుస్వామి తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో..

చంద్రగిరి(తిరుచానూరు) : తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో మంగళవారం ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యాలయంలో ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సాంస్కృతిక కళా వేదికపై పండితులచే పంచాంగ శ్రవణం పఠించి, తెలుగు క్యాలెండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ ఖాదర్‌వల్లీ, సిబ్బంది ప్రసాద్ రెడ్డి, రాధాకృష్ణ, పప్పీ, ఆనంద్, నాని, రమణ తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరంలో శుభాలు కలగాలి



ఎమ్మెల్యే చెవిరెడ్డికి స్వీట్ అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తిరుపతి రూరల్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులుగా బరిలో నిలిచిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి నూతన తెలుగు సంవత్సరం ఉగాది పర్వదినం కలసి రావాలని, వచ్చే ఎన్నికల్లో వారు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి ఇంటికి చేరుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం చెవిరెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఇంటి వద్దకు వచ్చిన వారందరికీ ఉగాది పచ్చడి పంపిణీ చేసి అందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు.

జగనన్నను కలిసిన చంద్రగిరి నాయకులు



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన చంద్రగిరి వైఎస్సార్‌సీపీ నాయకులు

తిరుపతి రూరల్: ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చంద్రగిరి వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం పల్నాడు జిల్లాలో కలిశారు.

పార్టీ తిరుపతి రూరల్ సీనియర్ నాయకులు, చిగురువాడ సర్పంచ్ ముచ్చెలి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు శ్రీరాములు, తులసీరామ్‌రెడ్డి, చెంచుమోహన్ యాదవ్, చంద్రగిరి మండల కన్వీనర్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు. చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గతంలో కంటే అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

దివ్యాంగ ఓటర్ల కోసం..

- మండలానికి 57 వీల్‌ఛైర్లు
- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వైనం



తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో వీల్‌ఛైర్లను పరిశీలిస్తున్న ఈఓపీఆర్డీ గిరిధర్‌రెడ్డి

తిరుపతి రూరల్: దివ్యాంగ ఓటర్ల కోసం ఎన్నికల కమిషన్ పకడ్బందీగా ఏర్పాట్లను చేస్తోంది. అందులో భాగంగా ముందస్తుగా వీల్‌ఛైర్లను అందుబాటులోకి తీసుకొస్తోంది. తిరుపతి రూరల్ మండలంలో 188 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా 57 ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. దివ్యాంగులైన ఓటర్లు ఓటు వేసేందుకు వస్తే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా ఉంచేందుకు ప్రతి ప్రాంతంలో ఒక వీల్‌ఛైర్‌ను అందుబాటులోకి ఉంచనున్నారు. అందుకోసం తిరుపతి రూరల్ మండలానికి 57 వీల్‌ఛైర్లను కొనుగోలు చేశారు. తిరుపతి రూరల్ ఈఓపీఆర్డీ గిరిధర్‌రెడ్డి మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో వీటిని పరిశీలించారు. ఆయా పోలింగ్ ప్రాంతాలకు వీటిని పంపించారు.

కోడ్ ఉల్లంఘిస్తున్న ఉద్యోగులు

- ఇప్పటికే ఆరుగురు ప్రభుత్వ ఉద్యోగుల సస్పెన్షన్
- అదేబాటలో పలువురు ఆర్టీసీ ఉద్యోగులు

తిరుపతి అర్బన్: కేంద్ర ఎన్నికల కమిషన్ కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు ఉద్యోగులకు కోడ్ నిబంధనలు వెల్లడిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఆరుగురు ప్రభుత్వ ఉద్యోగులను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సస్పెన్షన్ విధించిన విషయం తెలిసిందే. అయినా కొందరు లెక్క చేయకుండా కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ఆర్టీసీకి చెందిన పలువురు ఉద్యోగులు అదేబాటలో నడుస్తుండడంతో చర్చనీయాంశంగా మారుతోంది. మార్చి 16వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అదేరోజు నుంచి జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఉద్యోగులు సమావేశాలు నిర్వహించరాదని, ఒకవేళ ఏర్పాటు చేసుకోవాలంటే తప్పకుండా అనుమతులు పొందాలని ఆదేశాలు ఉన్నాయి. అయితే ఏప్రిల్ 1వ తేదీన ఓ అసోషియేషన్‌కు చెందిన 70మంది ఆర్టీసీ ఉద్యోగులు పుత్తూరు పట్టణంలోని ఓ ప్రైవేటు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మరో అసోషియేషన్‌కి చెందిన ఓ మహిళా ఉద్యోగిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఆమె పుత్తూరు పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారు. ఆమెకు మద్దతుగా ఆ అసోషియేషన్ నేతలు ఎన్నికల సమయంలో సమావేశాలు నిర్వహించడమే కాకుండా తమ అసోషియేషన్లను ఎలా దూషిస్తారంటూ ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పుత్తూరు సమావేశంపై ఆర్టీసీ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా ఆర్టీసీ ఉద్యోగులు ఎన్నికల కోడ్‌ను పక్కనపెట్టి సమావేశాలు చేపట్టడం చర్చకు దారితీయడమే కాకుండా రచ్చలు తప్పడం లేదు.

విశిష్ట బ్రాహ్మణులకు ఉగాది పురస్కారాలు



బ్రాహ్మణులను ఉగాది పురస్కారంతో సత్కరిస్తున్న నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: శ్రీక్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకపిలేశ్వర పురోహిత సేవాసంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశిష్ట బ్రాహ్మణులను ఉగాది పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. వరదరాజనగర్‌లోని బాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉగాది పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథులుగా శేషశైలేంద్ర శర్మ, వేదిక్ వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ బ్రహ్మాచార్యులు కూచిబొట్ల హనుమశర్మ, సంస్కార్ ఫౌండేషన్ నిర్వాహకుడు రాజేష్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 200 మంది బ్రాహ్మణ దంపతులను ఉగాది పురస్కారాలతో సన్మానించారు. కార్యక్రమంలో శ్రీకపిలేశ్వర పురోహిత సేవాసంఘం అధ్యక్షుడు అన్నదానం అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పారా విజయకుమార్, పద్మనాభం, నరహరి, గౌతమ్ శర్మ, హరి, హేమంత్, బ్రాహ్మణులు పాల్గొన్నారు.

వెండి హారతిపళ్లెం వితరణ



హారతిపళ్లెం అందిస్తున్న భక్తురాలు లలితాదేవి

తిరుపతి కల్చరల్: పట్టణంలోని కొంకావీధిలో ఉన్న శ్రీద్వారకామయి శ్రీషిర్డీ సాయిబాబా మందిరానికి ఉగాది సందర్భంగా మంగళవారం కొట్టా లలితాదేవి పంచ హారతివెండి పళ్లెంను వితరణ చేశారు. అలాగే సాయి మందిరంలో శ్రీషిర్డీ సాయిబాబా సేవాసమాజం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 1500 మంది భక్తులకు అన్నదానం, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.